# ఆళ్ళమూడి ప్రభాకరరావు
## వ్యవస్థాపకులు & ఛైర్మన్ :యాక్ట్
## (అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ & ఎ.జె.కె. చారిటబుల్ ట్రస్ట్)

### సంక్షిప్త జీవిత చరిత్ర పార్ట్-1.



**స్వగ్రామం** : గుంటూరు జిల్లా, కొల్లూరు మండలం, దోనేపూడి గ్రామం (అసెంబ్లీ స్పీకర్ శ్రీనాదెండ్ల మనోహర్ గారి తండ్రిగారైన మాజీ ముఖ్యమంత్రి **శ్రీనాదెండ్ల భాస్కరరావు** గారి గ్రామం) మాపల్లె పేరు ఆలపాటి నగరము.

**తల్లిదండ్రులు** : ఆళ్ళమూడి ఆశీర్వాదమ్, (ట్రాక్టర్ డ్రైవర్), శిరోమణి (కూలీ)

**అక్కలు** : ఇద్దరు (కూలీలు)

**విద్య** : మా పల్లెలోని మండల పరిషత్ స్కూల్ 1 నుండి 5వ తరగతి వరకు (మా స్కూల్‌ను అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీకత్తి చంద్రయ్య గారు ది.06-02-1974లో ప్రారంభించినారు)

హైస్కూల్ : దోనేపూడిలోని జడ్.పి. హెచ్.స్కూల్ (ఈ హైస్కూల్‌లో మా సోషల్ మాష్టార్ గారు శ్రీ నిమ్మగడ్డ జనార్ధనరావు గారి అబ్బాయి శ్రీఎన్.వి. సురేంద్ర బాబు ఐ.పి.యస్. గారు చదివినారు)

నేను 7వ తరగతి చదువుతున్నప్పుడు నా తల్లి క్యాన్సర్ వ్యాధితో మరణించారు(అప్పటికే మా ఇంట్లో ఉన్న మా పెద్ద అక్క శ్రీ మతి పులివర్తి పాప అప్పటినుండి నన్ను చూసినది),10వ తరగతి వార్షిక పరీక్షలకు 15రోజుల ముందు నా తండ్రి ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో మరణించారు. మా నాన్న నడిపిన ట్రాక్టర్ యజమాని రూ.2000/-లు ఇచ్చారు మరియు తన కొడుకు (నా క్లాస్‌మేట్)తో చదివిస్తానని గ్రామ పెద్దలు మరియు బంధువుల మధ్య ఒప్పుకున్నారు. కాని నాకు సహాయం చేయలేదు.

ఎస్.ఎస్.సి-1988 సం॥లో 402 మార్కులు వచ్చాయి. మా పల్లెలో నావే ఎక్కువ మార్కులు. ఆర్థికస్థోమత లేక సరైన అవగాహన లేక ఇంటర్‌గాని, పాలిటెక్నిక్‌గాని చదవలేకపోయాను. ఐ.టి.ఐ.కు గ్రూప్ మార్కులు (84శాతం) ఆధారంగా ఇంటర్వ్యూ (మొదటి ర్యాంక్‌గా) జరిగింది. ఎలక్ట్రానిక్స్ సీటు కోసం మా ఊరుకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్.ఐ.టి.ఐ నాగార్జున సాగర్‌లో చేరినాను. బ్యాచ్‌లో 2వ ర్యాంకులో పాస్ అయ్యాను. ఐ.టి.ఐ. చదువుతూ ఇంగ్లీష్ టైప్ లోయర్ గ్రేడ్ పాస్ అయ్యాను. ఐ.టి.ఐ. పాసయ్యాక తెనాలిలోని సెయింట్ పీటర్స్ కాలేజిలో ఇంటర్ ఎం.పి.సి. జాయిన్ అయ్యాను. మా అక్క గాజులవర్తి మరియమ్మ (గృహిణి), బావ గాజులవర్తి నెహేమియా (సంఘం డైరి పాలట్యాంక్ డ్రైవర్)గార్ల కుమార్తె మా కాలేజిలో బై.పి.సి., మొదటి సంవత్సరం ఇద్దరం కాలేజి హాస్టల్లలో ఉండి, రెండవ సంవత్సరం ఇద్దరం ఇంటి దగ్గర(పెదపూడి) నుంచి వెళ్ళేవాళ్ళం. 10వ తరగతి తరువాత, ఐ.టి.ఐ. చదువుతూ శెలవలలో యింటికి వచ్చి కూలి పనులు చేసేవాణ్ణి.

### నాకు సహాయం చేసిన వారు

నా తండ్రి చనిపోయాక అప్పటివరకు ఉన్న పదోతరగతి ట్యూషన్ ఫీజు మా మాష్టారు శ్రీ నిమ్మగడ్డ జనార్ధన రావు గారు రద్దు చేశారు. ఐ.టి.ఐ. సీటు వచ్చిన తర్వాత నన్ను మా మేనమామ శ్రీ గుడిపూడి ఇమ్మానియేలు గారు మా బావ గారు శ్రీ గాజులవర్తి నెహేమ్యా గారు సాగర్ తీసుకువెళ్ళి మా మేనమామ కజిన్ శ్రీ యాజలి ఆశీర్వాదం(సాగర్ డ్యామ్ లిఫ్ట్ మెకానిక్) గారింట్లో పెట్టినారు. ఐ.టి.ఐ.చదువుతున్న రోజుల్లో మా బావగారు గాదెలవర్తి నెహేమ్యా గారు డబ్బులు, బియ్యం పంపేవారు. తల్లిదండ్రులు లేని నాకు ఎంతో ధైర్యం చెప్పినారు.

క్రిష్టమస్ సెలవలకు మా అన్నయ్య (నా మేనమామ అల్లుడు) శ్రీ అత్తోట యోహానుగారు ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంక్ ఉద్యోగి వదిన అత్తోట విజయకుమారి గార్ల ఇంటికి వెళ్ళినపుడు కొత్త బట్టలు తీసి, డబ్బులు ఇచ్చినారు. మాగ్రామంలో మా ఇంటి ప్రక్క వారైన బాబాయి వరస అయిన యార్లగడ్డ బ్రదర్స్ శ్రీ యార్లగడ్డ ప్రసాద్ రావు(మిలట్రీ) శ్రీ యార్లగడ్డ జనార్ధన రావు(సి. ఆర్. పి. యఫ్), శ్రీ గొడవర్తి పేరయ్య వాళ్ళు చాలా సార్లు ఆర్ధిక సహాయం చేశారు.

## ఉద్యోగం

10వ తరగతి నా క్లాస్‌మేట్స్ 1,2,3 ర్యాంక్‌లు పొందిన వారు ఆర్. టి. సి. లో కండక్టర్ ఉద్యోగాలు పొందారు. నాకు అప్పటి వయస్సు చాలక (మార్కులు ఉన్నా) రాలేదు. అయితే కండక్టర్ ఉద్యోగం వస్తుందని ఖచ్చితంగా నాకు నమ్మకంఉంది. ఆ తరువాత పరిణామాలవల్ల అప్లై చేయలేదు.

ఇంటర్ తరువాత మా బాబాయి ఆళ్ళమూడి లాజర్ (ఎక్స్-సర్వీస్‌మాన్) హైదరాబాద్‌లోని ఆర్. సి. ఐ. లో డి. యస్. సి. (మిలటరీ సెక్యూరిటీగార్డు) గా పనిచేస్తూ నన్ను కాంట్రాక్టర్ దగ్గర ఏ. సి. ఆపరేటర్‌గా పెట్టినారు. ఆర్. ఆర్. బి. మద్రాసు రైల్వేలో డ్రైవర్ పోస్టు వ్రాత పరిక్షలో పాసయ్యి ఇంటర్వ్యూకు వెళ్ళినా, ఉద్యోగం రాలేదు. సికింద్రాబాద్ ఆర్. ఆర్. బి. డ్రైవర్ పోస్ట్‌కు అప్లై చేశాను. దీనికి మాజీ ముఖ్యమంత్రి, అప్పటి తెనాలి ఎం. ఎల్. ఏ. **శ్రీనాదెండ్ల భాస్కరరావు** గారు రికమండ్ చేశారు.

జనవరి 1993లో వైజాగ్ వచ్చినాను. నా చిన్నమామయ్య గాదెలవర్తి విలియం, నా ఐ. టి. ఐ. క్లాస్‌మేట్, మిత్రుడు సూర్యపాక మురళి స్టీల్‌ప్లాంట్‌లో అప్పటికే జాబ్ చేస్తున్నారు. వాళ్లిద్దరు ఆధారంగా వైజాగ్ చేరి, నా మిత్రుడు మురళి యింటిలో చాలా కాలం ఉచితంగా ఉన్నాను.

మార్చి 1993లో నావల్ డాక్ యార్డు అప్రంటీస్ స్కూలులో జాయిన్ అయి ట్రైనింగ్ పూర్తి చేసుకొని, 1994లో నావల్ డాక్ యార్డు వెపన్ డిపార్టుమెంట్‌లో టెక్నీషియన్‌గా జాయిన్ అయ్యాను. పార్ట్ టైం డిప్లమో లో జాయిన్ అయ్యి మొదటి సంవత్సరం అన్ని సబ్జెక్ట్సు పాస్‌అయ్యాను. 2,3,4 సంవత్సరాల ఎం. ఆర్. పి. యస్. లో చురుకుగా ఉండుటవల్ల ఎగ్జామ్స్ వ్రాయలేకపోయాను. అలా నా జీవితంలో చదువు పరంగా మొదటి ఫెల్యూర్, చాలా ఖర్చు అయింది.

## వివాహం

1995 మే 19న మా అక్క (గాజులవర్తి మరియమ్మ) గారి కుమార్తె గాజులవర్తి రాణి రత్న ప్రభతో పెళ్ళి జరిగింది. తర్వాత నా భార్యను గాజువాకలో బి. యస్. సి., మరియు కాకినాడలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో డిప్లమో ఇన్ ఫార్మసీ జాయిన్ చేశాను. ఆ డిప్లమో వల్ల మెడికల్ & హెల్త్ డిపార్టుమెంట్‌లో ఆగస్టు 2003 నుంచి ఉద్యోగం చేస్తున్నారు. ప్రస్తుతం తెనాలి మండలం, కొలకలూరు పి. హెచ్. సి. లో ఫార్మాసిస్ట్‌గా చేస్తున్నారు. ఆమె జీతం వల్ల నా కుటుంబ అవసరాలు, ఆర్థిక ఇబ్బందులు తీరినాయి.

## పిల్లలు

మా పల్లెలో డాబా ఇళ్ళ నిర్మాణానికి సహాయం చేసి, మా స్కూల్‌ను ప్రారంభించిన అప్పటి జిల్లా కలెక్టర్ **శ్రీకత్తి చంద్రయ్య ఐ. ఏ. యస్** గారు జిల్లాలో చేసినసేవా కార్యక్రమాలు మా ఊరు పెద్దలు చెప్పేవారు. అలా శ్రీకత్తి చంద్రయ్య

గారి అభిమానినై ఆయన పేరుతో మా బాబుకు **అమర్ చంద్ర,** పాపకు **మౌనిక చంద్ర** పేర్లు పెట్టినాను. బాబు అమర్ చంద్ర 10వ తరగతి, పాప **మౌనిక చంద్ర 9**వ తరగతి తెనాలిలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో చదువుతున్నారు.

## ఏం.ఆర్.పి.యస్.

1994 సం॥ నేను ఉద్యోగంలో చేరిన సంవత్సరం రాష్ట్రంలో ఏం.ఆర్.పి.యస్. సంస్థ పుట్టినది. ఏం.ఆర్.పి.యస్. ఉద్యమం ప్రారంభం నుంచి చాలా యాక్టివ్‌గా ఉన్నాను. శ్రీమందా కృష్ణ మాదిగ గారితో చాలా సన్నిహితంగా ఉంటూ ఆయనకు అన్ని న్యూస్ పేపర్లు ఉదయం 4 గం॥లకు చూసి, సమాచారం చెప్పేవాణ్ణి, అప్పుడు 4సెకన్లుకు ఒక కాల్ రూ.1.20 పై॥ ఎస్.టి.డి. బూత్ వారికి నెలవారిగా అప్పటిలోనే నా జీతం (రూ॥ 5000/-)నుండి రూ.500 నుంచి రూ.1000/- చెల్లించాను. అలా ఉదయం నుంచి రాత్రి సిటిలో 10 గంటల వరకు అందరిని కలుసుకొని గాజువాక యింటికి వచ్చేసరికి రాత్రి 11,12 గంటలు అయ్యేది. అలా కొన్ని సంవత్సరాలు జరిగినాయి. డ్యూటిలో కూడా ఉద్యోగుల దగ్గరికి వెళ్ళి ఎం.ఆర్.పి.యస్. గూర్చి చెప్పేవాణ్ని. మొదటిలో మా డిపార్టుమెంట్‌లో మాదిగ ఎంప్లాయిస్ నాతో బహిరంగంగా మాట్లాడే వారు కాదు. నేను అప్పుడే జాయిన్ అయ్యాను. వాళ్ళ సీనియర్స్ ఈ క్రమంలో నా బ్యాచ్‌మేట్ **శ్రీ వద్దే సంజయకుమార్** (మాల కులము) స్కూటర్‌పై యం.ఆర్.పి.యస్. కరపత్రాలు కంపెనీలో పంచే వాళ్ళము. సంజయ్ యిచ్చిన ప్రోత్సాహం వల్ల ఉద్యమంలో ముందుకెళ్లినాను.

డాక్‌యార్డ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సెక్రటరీ గానూ, జిల్లా జాయింట్ సెక్రటరీగా పనిచేశాను. శ్రీ మందా కృష్ణ మాదిగ గారితో చాలా దగ్గరగా ఉన్న, ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులుగానూ, రాష్ట్ర కార్యదర్శి గానూ, ఆయన పదవి యిచ్చినా నేను పదవి చేపట్టలేదు. ఆయన మాట కాదనలేక ఎం.ఆర్.పి.యస్.తెనాలి డివిజన్‌కు కొంత కాలం ఇన్‌చార్జ్‌గా పనిచేశాను. నా ఆధ్వర్యంలో మొదటిసారి తెనాలిలో బహిరంగ సభ ఏర్పాటు చేశాను. లీవులు, జీతముతో పాటు డిపార్టుమెంట్‌లో ఓ.టి.(ఓవర్ టైం) నష్టపోయాను. ఆనాటి నుంచి నాకు ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. నీతిగా, నిజాయితీగా కష్టపడి చేయుటవల్ల అనేక ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి.

## దళిత విద్యార్థుల సేవా సంఘం(యస్.సి., యస్.టి.స్టూడెంట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ )

ప్రొ॥ వి.వీరయ్య గారి సలహా ప్రకారం దళిత విద్యార్థుల సేవా సంఘం ఏర్పాటు చేసి అనేక మంది విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల సమాచారం ఇవ్వటం, ఫీజు తగ్గింపుతో కోచింగ్ సెంటర్లకు పంపుట, పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌కు గైడ్స్, మోడల్ పేపర్స్ పేద విద్యార్థులకు ఇవ్వటం 1999 నుండి ఇప్పటి వరకు జరుగుతుంది.

దళిత విద్యార్థి సేవా సమితి పేరుతో, 1999లో తెనాలికి చెందిన ప్రముఖ కవి శ్రీనూతక్కి అబ్రహాం చనిపోతే గాజువాకలో ప్రెస్‌నోట్ రిలీజ్ చేశాను. వార్త పేపర్‌లో మరుసటి రోజు చూచుకొని చాలా ఆనంద పడ్డాను. అదే మొదటి సారి నా పేరుతో ప్రెస్‌నోట్ రావడం.

## *దళిత ఎంప్లాయిస్ ఫెడరేషన్ (దళిత ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్)*

1999లో రాష్ట్ర ప్రభుత్వం మరియు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తగా బీచ్ రోడ్స్‌లో 20మంది ప్రముఖుల విగ్రహాలు పెట్టుటకు నిర్ణయించారు. వాళ్ళలో డా॥ బి.ఆర్.అంబేద్కర్, డా॥ బాబు జగజ్జీవనరామ్ గార్ల పేర్లు లేకపోవటం వల్ల నాకు కోపం వచ్చినది. తరువాత బాధపడినారు. 2,3 రోజులలో అంబేద్కర్, జగజ్జీవనరామ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని దళిత విద్యార్థుల సేవా సంఘం తరపున ప్రొ॥ వి.వీరయ్య గారితోపాటు మరికొద్ది మంది ప్రతినిధులు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ ఏ.విద్యాసాగర్ గారిని కలవటం, సిటీలో లేని విగ్రహాలు పెట్టుచున్నాము, అంబేద్కర్

గారిది ఎల్.ఐ.సి. బిల్డింగ్ దగ్గర ఉంది. ఆయన విగ్రహం పెట్టుటకు కుదరదు, జగజ్జీవనరామ్ విగ్రహామునకు అవకాశం ఉందని చెప్పి మా మెమోరాండమ్‌ను కరక్షన్‌చేసి మేయర్ గారికి అడ్రస్సు చేయమని చెప్పారు. అందరం ఉద్యోగస్తులము, దళిత విద్యార్థి సేవా సంఘం బాగాలేదన్న ప్రొ॥ వి.వీరయ్య గారి సలహా ప్రకారము దళిత ఎంప్లాయిస్ ఫెడరేషన్ (దళిత ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్) ఏర్పాటు చేశాము. లెటర్ తయారుచేసి, స్థానిక కార్పోరేటర్ శ్రీ కొప్పుల వెంకట్రావు గారి ద్వారా మేయర్ శ్రీ సబ్బం హరి గారిని కలిసి వినతి పత్రం ఇచ్చినాము. జనవరి 24, 2000లో కౌన్సిల్ ఆమోదంపొంది, కమీషనర్ శ్రీ విద్యాసాగర్ గారి సహకారంతో బీచ్‌రోడ్డులో 21వ విగ్రహంగా సంవత్సరం తర్వాత డా॥ బాబూ జగజ్జీవనరామ్ గారి విగ్రహం ఏర్పాటు చేయబడినది. అది నా జీవితంలో మరుపురాని విషయం. ఎక్కడో తెనాలి దగ్గరలో పుట్టి పెరిగి ఉద్యోగరిత్యా వైజాగ్‌కి వచ్చి,నేను ఇచ్చిన వినతి పత్రం కార్పోరేషన్ కౌన్సిల్‌లో ఆమోదం పొంది, విగ్రహం ఏర్పాటు చేయుట చాలా ఆనందంగా ఉంది.

నావల్ డాక్ యార్డు ఉద్యోగులకు మెడికల్ సౌకర్యం ఆపినప్పుడు శ్రీ ఎం.ఏ.లింకన్ ఐ.డి.ఏ.యస్. అధికారి గారి సహకారంతో సమస్య పరిష్కరించినాము.

దళిత మేదావులకు గౌరవ డాక్టరేట్లు ఇవ్వడం లేదని గుర్తించి, **శ్రీ కత్తి పద్మారావుగారికి, శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి** గౌరవ డాక్టరేట్లు ఇవ్వాలని 30, డిసెంబర్ 2006న రాష్ట్ర ప్రభుత్వమునకు, యూనివర్సీటీలకు లెటర్ వ్రాసినాము. సంవత్సరం తరువాత (5-8-2007) అచార్య నాగార్జున యూనివర్శిటీ వారు శ్రీ కత్తి పద్మారావుగారికి డాక్టరేట్ ఇచ్చినారు.అలా అనేక విషయాలపై గవర్నమెంటుకు లెటర్స్ వ్రాయుట, కొన్ని సాధించుట నాలో రోజు రోజుకు ఉత్సహాం పెరిగింది. అలాగే అనేక విజయాలు సాధించాము.

## మాదిగ ఎంప్లాయిస్ హెల్ప్ లైన్ (ఇన్ఫర్మేషన్ సెల్)

రాష్ట్రంలో ఏ యూనివర్సిటికి మాదిగ కులముకు చెందిన వైస్ ఛాన్సలర్ లేరని ప్రొఫెసర్ అత్తోట రామారావు గార్కి యూనివర్సిటి వైస్ ఛాన్స్‌లర్ పదవి కావాలని అందరితోపాటు నావంతు రెండు నెలలు కష్టపడి ఆయనను శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్‌లర్‌గా పంపినాము. ఆయనకు వైజాగ్‌లోనూ, గుంటూరులోను సన్మాన సభలు ఏర్పాటు చేయించినాను. 2005వ సంవత్సరము రాష్ట్రంలో మాదిగ కులముకు చెందిన కలెక్టర్లు, ఎస్.పి.లు లేరని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి గారికి అనేక లెటర్లు రాసినాము. ఆ తరువాత శ్రీ బి.రామాంజనేయులు గారు నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా వెళ్ళినారు. అలా అప్పటివరకు మాదిగులకు ప్రాతినిధ్యంలేని పోస్టులకు మాదిగ ఉద్యోగులను నియమించాలని కోరుచున్నాము.

## అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ & ఎ.జె.కె. చారిటబుల్ ట్రస్ట్ (యాక్ట్)

శ్రీ ఎ.విద్యాసాగర్ ఐ.ఏ.ఎస్. గారిని తరచుగా కలవటం ఆయన దళిత విద్యార్థి సేవా సంఘమును ట్రస్ట్‌గా ఏర్పాటు చేయమని సలహా ఇవ్వటం జరిగింది, దాని ఫలితమే అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పడింది. అంబేద్కర్ గారి పేరుతో ప్రభుత్వ నిబంధనల వలన రిజిస్ట్రేషన్ కాక పోవటం వలన, అంబేద్కర్ గారితో పాటు మరికొంతమంది బహుజన ప్రముఖులు జగజ్జీవనరామ్, జ్యోతిరావ్ పూల్లే, కాన్షీరామ్, కొమరం భీమ్, జాషువా, అబ్దుల్ కలామ్ గార్లు మరియు జాతీయ నాయకులు గాంధీ, నెహ్రూ గార్లను స్ఫూర్తిగా తీసుకొని వారి పేర్లతో ఎ.జె.కె. చారిటబుల్ ట్రస్ట్ (యాక్ట్) ను విశ్వమాత మదర్ థెరెస్సా శతజయంతి27 ఆగష్టు 2011 రోజున తెనాలిలో రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది.

## శ్రీ కత్తి చంద్రయ్య ఐ.ఎ.యస్ ఫౌండేషన్

శ్రీ కత్తి చంద్రయ్య గారు గుంటూరు, ప్రకాశం, హైదరాబాదు జిల్లాల కలెక్టర్ గా చేసిన సేవల దృష్ట్యా ఆయన పేరుతో అవార్డు ఏర్పాటు చేసినాము. రాష్ట్ర స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ, వివిధ కేటగిరీలలో అవార్డు ఇస్తున్నాము. శ్రీ కత్తి చంద్రయ్య గారి సొంత జిల్లా అయిన ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీసు ఆవరణంలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని నేను, డా॥ ఎ. విద్యా సాగర్ ఐ.ఎ.యస్. శ్రీమతి కె. రత్న ప్రభ ఐ.ఎ.యస్., శ్రీ కాకుమాను రాజశిఖామణి అసిస్టెంట్ డైరెక్టర్,ఎ.పి.పోలీస్ అకాడమి, గార్లతో కలసి ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ కాంతీలాల్ దండే ఐ.ఎ.యస్. గార్ని 04-02-2010 న క్యాంప్ కార్యాలయం లో కలిసి వినతి పత్రం ఇచ్చినాము.

## స్నేహ క్లబ్

**డా॥ కె.యస్. భాగ్యారావు** ఐ.ఆర్.యస్,**శ్రీ కె.వెంకటరావు** ఐ.డి.ఏ.యస్. గార్లతో పరిచయం. అప్పటికే రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న స్నేహ క్లబ్ గూర్చి డా॥ ఎ. విద్యాసాగర్ ఐ.ఎ.యస్. గారు చెప్పారు. స్నేహాక్లబ్ వారు హోటల్ మేఘాలయలో సెమినారు పెట్టినారు, దానికి శ్రీ ఎ. విద్యాసాగర్ గారు వచ్చినారు. నన్ను రమ్మని చెప్పినారు. నేను కూడా సెమినార్‌కు వెళ్ళినాను. స్నేహక్లబ్ వ్యవస్థాపకులు **డా॥ కె.యస్. భాగ్యారావు** ఐ.ఆర్.యస్ గారు అప్పటికి నాకు పరిచయం లేదు. ఆరోజు కలవలేకపోయాను. కొన్ని రోజులు గడిచిన తరువాత హోటల్ దసపల్లాలో డా॥ మేరుగ నాగార్జున గారి అధ్వర్యంలో కేంద్రమంత్రి **శ్రీమతి పనబాకలక్ష్మి** గార్కి సన్మాన సభ జరిగింది. సభ ముగిసిన తరువాత నాగార్జున గారు, **శ్రీ కె.యస్.భాగ్యారావు** ఐ.ఆర్.యస్. గారిని పరిచయం చేస్తూ మీ కార్యక్రమాలకు బాగా ఉపయోగపడతాడని నన్ను పరిచయం చేశారు. అప్పటి నుంచి తరచుగా కలవటం, విషయాలు చర్చించుకోవటం, కొన్ని కార్యక్రమాల్లో నేను పాల్గొనుట జరుగుతుంది. నాకు తెలిసిన సి.డి.ఏ (నేవి)గా ఉన్న శ్రీఎం.ఏ.లింకన్ ఐ.డి.ఏ.యస్.గారు హైదరాబాద్ బదిలీపై వెళ్ళుట, వారి స్థానంలో శ్రీ కె.యస్.భాగ్యారావు గారి తమ్ముడు **శ్రీ కె.వెంకటరావు** ఐ.డి.ఏ.యస్. గారు రావటం, శ్రీ కె.వెంకటరావు గారు నా సేవా కార్యక్రమములు గురించి తెలుసుకొని సలహాలు ఇచ్చి ధైర్యం చెప్పినారు. నాకు మోటర్‌సైకిల్ లేదని తెలుసుకొని ఆయన కొంత ఆర్థిక సహాయం చేస్తానని చెప్పినారు.అనేక మంది ఉన్నతాధికారులను పరిచయం చేసారు.

## కటికల కాంతమ్మ మెమోరియల్ ఎడ్యుకేషనల్ & హెల్త్ కేర్ సొసైటి

అన్నదమ్ములు భాగ్యారావు, వెంకట్రావు గార్లు వాళ్ళ అమ్మగారి పేరుతో వారి స్వగ్రామంలో కె.కె.యం. మెమోరియల్ సొసైటీ ఏర్పాటు చేయుట, ప్రతి సంవత్సరం జూన్ 29న పొన్నూరు చుట్టు ప్రక్కలకు చెందిన విద్యార్థులకు (సుమారు 50 గ్రామాలు) బుక్స్ పంపిణీ, స్కాలర్‌షిప్‌లు ఇచ్చుట, వృద్ధులకు బట్టల పంపిణీ, వైద్య శిభిరాలు ఏర్పాటు చేయుట జరుగుతూ వచ్చేది పేద తల్లి దండ్రులు తమ పిల్లలను ఉన్నత అధికారులుగా చేసిన వారికి సన్మానం ఏర్పాటు చేయుట, నేను కొన్ని సంవత్సరాలుగా పొన్నూరులో జరిగే కార్యక్రమాలకు వెళ్ళుచుండేవాడ్ని. అలా వారికి తమ్ముడిగా

ఉండిపోయాను. వారు వాళ్ళ గ్రామంలో విద్యార్థుల కోసం ఒక లైబ్రరీ ఏర్పాటు చేసినారు. అది నాకు చాలా స్ఫూర్తి నిచ్చింది. వారి వలే అంబేద్కర్‌గారు కల్పించిన రిజర్వేషన్ వల్ల ఉన్నత చదువులు చదివి, ఉన్నతోద్యోగాలు చేస్తున్నవారు చేస్తే, మన పల్లెలు ఎప్పుడో బాగుపడేవి ( నా అభిప్రాయం). వాళ్ళను ఆదర్శంగా తీసుకొని నేను చాలా మందికి చెప్పుచున్నాను. ఒకసారి శ్రీ కత్తి చంద్రయ్య గారి గ్రామం (ప్రకాశం జిల్లా పోతవరం) వెళ్ళినప్పుడు ఆయన పుట్టిన స్థలము ఇప్పుడు ఖాళీగా చూసి, శ్రీకె.యస్.భాగ్యారావు గారు వలె ఇక్కడ ఒక లైబ్రరీని శ్రీ కత్తిచంద్రయ్య గారి పేరుతో

ఏర్పాటు చేయమని శ్రీమతి కె.రత్నప్రభ మేడమ్ గారికి చెప్పినాను. నా స్వగ్రామంలో నాకు ఉన్న 4 సెంట్ల స్థలములో రాబోయే రోజులలో భాగ్యారావు, వెంకట్రావు గార్లు వలె నా తల్లిదండ్రుల పేరుతో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని నా కోరిక.

నాకు ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల అనేక సేవా కార్యక్రమాలు చేయలేక పోవుచున్నాను. పేద విద్యార్థుల కోసం, మన వాళ్ళ కోసం స్నేహ క్లబ్ వారు సేవా కార్యక్రమాలకు నా వంతు కృషిగా నా ట్రస్ట్ కార్యక్రమాలతోపాటు చేయుచున్నాను. స్నేహ క్లబ్ వ్యవస్థాపకులు డా॥ కె.యస్. భాగ్యారావు గారి ఆలోచన ప్రకారం (నేను హాస్టల్‌లో చదవకపోయిన) రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు నేను తరచుగా వెళ్ళి స్టూండెట్స్‌కు కావలసిన విషయాలు తెలుసుకొని వారికి నేను చేయగలిగిన సహాయం చేయుచున్నాను.

## సేవా కార్యక్రమాలు

నా చిన్నతనంలో సూపర్‌స్టార్ కృష్ణ గారు సినిమాలలో ధరించిన పాత్రలు మరియు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఆయన చేసిన సేవా కార్యక్రమములు నన్ను ఆకర్షించినాయి. ఐ.టి.ఐ చదువుతూ యింటికి వచ్చినప్పుడు డా॥బి.ఆర్.అంబేద్కర్ గార్కి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మా ఊరి ప్రజలకు, బస్సులు ఆపి ప్రయాణికులకు స్వీటు పంచినాను. అనేక మంది విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కు సంబంధించిన సమాచారము తెలియజేయుచున్నాము.రాష్ట్ర ప్రభుత్వము గుండె జబ్బు పిల్లలకు ఉచిత ఆపరేషన్లను విశాఖ జిల్లాలో త్వరగా అమలు అయ్యే విధంగా కె.జి.హెచ్. సూపరింటెండెంట్ డా॥ టి. రవిరాజు గారితో మాట్లాడి చేయించినాను. రాష్ట్ర, జిల్లా స్థాయిలో శ్రీకత్తి చంద్రయ్య గారి పేరుతో అవార్డు ఏర్పాటు చేసి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు మరియు ప్రభుత్వ స్కూల్స్‌లోను, ప్రభుత్వ హాస్టల్స్‌లోను చదివిన విద్యార్థులకు అవార్డులు ఇస్తున్నాము. విద్యార్థులను సివిల్స్ సర్వీస్‌కి మోటివేట్ చేస్తున్నాము.సివిల్స్ లో బెస్ట్ ర్యాంకర్‌కు ఎస్.ఆర్.శంకరన్ మెమోరియల్ గోల్డ్ మెడల్ ఇస్తున్నాము. మహాత్మా జ్యోతిరావు పులే మెమోరియల్ లైబ్రరీ, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం విజ్ఞానకేంద్రం,డిజిటల్ లైబ్రరీ, కెరీర్ & కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ చేత విద్యార్థులకు సూచనలు యిస్తున్నాము. ఇప్పటికి తెనాలి ప్రాంతం నుంచి కొంత మంది విద్యార్థులను విశాఖపట్నం తీసుకొని వచ్చి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ ఇప్పించి నారూమ్‌లో పెట్టికొని వాళ్ళచేత డిప్లమో పూర్తి చేయించినాను.కొంత మందికి ఆర్థిక సహాయం కూడా చేసినాను.వివిధ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటిరియల్స్,బుక్స్, మోడల్ పేపర్స్ పంపిణీ, ప్రైవేట్ ఎంప్లాయిమెంట్ కల్పించుట, తక్కువ ఫీజుతో కోచింగ్ సెంటర్‌కు పంపుట,వృద్ధులకు బట్టల పంపిణీ, వైద్య శిభిరాలు ఏర్పాటు,ఉన్నత ( బెస్ట్) వ్యక్తులను,సంస్థలను,ఉద్యోగులను సన్మానం చేయుచున్నాము.

మా పిల్లల పుట్టినరోజులతోపాటు అంబేద్కర్, జగజ్జీవనరామ్ గార్ల మరియు ప్రముఖులు, శ్రేయోభిలాషుల పుట్టినరోజులు సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్‌లో జరుపుచున్నాము.

## ముఖ్య ఉద్దేశ్యము

పేద విద్యార్థులను చదివించి ఐ.ఏ.యస్., ఐ.పి.యస్. మరియు ఇతర ఉద్యోగాలు పొందే విధంగా తయారు చేసి ఈ సొసైటి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అనేదే నా కోరిక. నేను ఏ రాజకీయ పార్టీకి చెందినవాడిని కాదు.నాకు పరిచయం ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో మరియు వివిధ కులాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సహఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యక్తులు

మరియు సంస్థల సహకారంతో ట్రస్ట్ అభివృద్దే నా ముఖ్య ఉద్దేశ్యము.

**నా జీతం నుంచి, నా భార్య జీతం నుంచి 10% ట్రస్ట్ అభివృద్ధి కొరకు ఇస్తున్నాము.**

## స్ఫూర్తి

కీర్తి శేషులు **శ్రీ కత్తి చంద్రయ్య,** ఐ.ఏ.యస్., **శ్రీ యిస్మాయిల్ పుల్లన్న,** ఐ.పి.యస్. గార్లు మరియు ఎక్కుమందిని సివిల్ సర్వీస్, గ్రూప్ వన్ అధికారులుగా తయారు చేస్తున్నా **శ్రీ అప్పికట్ల భరత్ భూషణ్** ఐ.ఆర్.టి.యస్.గారు, పేద విద్యార్థి పుస్తకం లేక చదువు ఆగకూడదని **స్నేహక్లబ్**ను స్థాపించి ఎంతో మందికి విద్యను అందిస్తున్నా **శ్రీ కటికల శివభాగ్యరావు** ఐ.ఆర్.యస్ గార్లు నాకు స్ఫూర్తి.

## ప్రముఖులతో తొలి పరిచయం – అనుభవం

**శ్రీ బి. ప్రసాదరావు** ఐ.పి.యస్. ఎస్.పి.,నల్గొండ జిల్లా గార్ని ఒకటి, రెండు సందర్భాలలో మా బావ గాదెలవర్తి నెహెమ్యా గారితో పాటు ఫంక్షన్స్‌లో కలిసినప్పుడు ఆయన క్యాజువల్‌గా, **ఒక్కరు పదిమందికి సహాయం చేస్తే వాళ్ళు మరో పదిమందికి సహాయం చేస్తే ఈ సొసైటి అభివృద్ధి చెందుతుందని చెప్పారు.** దానిని నేను సీరియస్‌గా తీసుకొని నాసోషల్ సర్వీసు ప్రారంభించాను. ఆయన నుంచి నేను, నా కుటుంబ సభ్యులు చాల విషయాలు నేర్చుకున్నాము. నాకు, నా కుటుంబ సభ్యులకు ఆయనే ఆదర్శము.

**శ్రీ ఎం.ఏ. లింకన్** ఐ.డి.ఏ.ఎస్., ఫైనాన్షియల్ అడ్వైజర్, డి.జి.యస్.పి.మరియు డాక్ యార్డు (తెనాలి ప్రాంతవాసి, రాజకీయ నాయకులు, ప్రముఖ న్యాయవాది **శ్రీ కొండముది ఆదాము** గారి అల్లుడు గారు) గార్ని మొదటిసారిగా కలిసినపుడు (నేను మొదటిసారి సివిల్ సర్వీస్ అధికారిని కలవటం) ఆయన ఆప్యాయంగా లోపలికి పిలిచి కూర్చోబెట్టి,పకోడి,కాఫీ తెప్పించారు. ఆయన చాలా మృదువుగా, నవ్వుతూ, నాతో మాట్లాడారు. తరువాత ఆయన కారులో బస్టాప్ వరకు దించారు. అప్పటినుంచి నేను సుమారు 100 మంది పైగా ఐ.ఏ.యస్., ఐ.పి.ఎస్., ఐ.ఆర్.యస్., ఐ.ఆర్.టి.యస్., ఐ.డి.ఏ.ఎస్, ఇతర ఉన్నత అధికారులను ఇప్పటికి కలుస్తున్నాను. ఆయన సలహాలు పాటించి ఉంటే నేను అర్థికంగా స్థిరపడి ఉండేవాడిని

**ప్రొఫెసర్ వి.వీరయ్య** ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రాయూనివర్సిటి గారితో పరిచయం ఏర్పడినది.ఆయన జీవితమునకు సంబంధించిన మంచి విషయాలు చెప్పేవారు. ఎంత చిన్నవారు అయన దగ్గరకు వెళ్ళిన, వాళ్ళకు సలహాలు ఇచ్చి, సహాయం చేసేవారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో దళిత విద్యార్థి సేవా సమితి ఏర్పాటు చేసినాను. ఆయన ముఖ్య సలహాదారులుగా ఉన్నారు. నేను ఏది చేసిన ఆయనతో చర్చించి తరువాత చేస్తాను.అనేక మంది ప్రముఖులను పరిచయం చేశారు.

**డా॥ ఏ.విద్యాసాగర్** ఐ.ఏ.యస్., **శ్రీమతి కె.రత్నప్రభ** ఐ.ఏ.యస్.గార్లతో పరిచయం రత్న ప్రభగారు శ్రీకత్తి చంద్రయ్య గారి కుమార్తె కావటం, విద్యాసాగర్ గారు చాలా విలువైన సలహాలు ఇవ్వటం, వాళ్ళతో సాన్నిహిత్యం పెరిగింది. ఆయన వ్రాసిన **"మనిషొక్కడే విడిగా మనలేడు"** పుస్తకం గ్రీన్ ఇంక్‌తో బెస్ట్ విషెస్ వ్రాసి సంతకం పెట్టి నాకు ఇవ్వటం నేను చాలా ఆనందంగా ఫీలయ్యాను.

**శ్రీతెన్నేటి కృష్ణ ప్రసాద్** ఐ.పి.యస్.,ఎస్.పి., విశాఖజిల్లా గారితో పరిచయం, ఆయన గుంటూరు జిల్లా ఎస్.పి.గా బదిలీ, గుంటూరులో నేను కలిసినప్పుడు విజిటింగ్ కార్డు యిచ్చి రెగ్యులర్‌గా ఫోన్ టచ్‌లో ఉండమని చెప్పి

తన సిబ్బందితో స్కూటర్‌పై బస్టాప్ వరకు దించమని పంపినారు.

**శ్రీపాలపర్తి దానియేలు** మెకాన్. ఏ.జి.యం. గారితో పరిచయం ఆయన ఒక్క విషయం చెప్పారు. ఎవరైనా నిన్ను ఎందుకు చేయుచున్నా వని అడిగితే పేరు కోసమని చెప్పమన్నారు. వాళ్ళ కోసం టైం వేస్ట్ చేసుకోవద్దని చెప్పారు.

**డా॥ మేరుగ నాగార్జున** ఆంధ్రాయూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి గారితో పరిచయం. ఆయనది మా మేనమామ గారి ఊరు, అక్కడ మాల, మాదిగ అందరు అన్నదమ్ములుగా ఉంటారు. డ్యూటీ నుంచి రెగ్యులర్‌గా సాయంత్రం నాగార్జున అన్న దగ్గరకు వెళ్ళేవాణ్ణి ఆయన ఆఫీసులో టిఫిన్ చేసి, స్కూటర్‌పై ఇద్దరం తిరిగేవాళ్ళం. ఆయన నాపై చూపిన ప్రేమ వలన నాకు చాలా ధైర్యం వచ్చింది.

**ప్రొఫెసర్ అత్తోట రామారావు** హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ బయోకెమిస్ట్రి గారితో పరిచయం, ఆయన స్వగ్రామం (ఆలపాడు) మా గ్రామం పక్కన కావడం, విశాఖపట్నంలో ఆయన అనేక కార్యక్రమాలు చేయుట నన్ను కూడా కార్యక్రమములకు ఆహ్వానించుట జరిగేది నేను చేయుచున్న కార్యక్రమములకు సపోర్ట్ చేసినారు.

**శ్రీ కాకుమాను రాజశిఖామణి** హోం గార్డు కమాండెంట్ గారితో పరిచయం, ఆయన నన్ను తమ్ముడుగా బావించి ఎక్కడకు వెళ్ళినా శిఖామణి తమ్ముడని చెప్పమనేవారు. అలా చాలా మంది ఐ.పి.యస్. ఇతరుల పోలీస్ అధికారులకు దగ్గరకు వెళ్ళి పరిచయాలు పెంచుకున్నాను. నీ సేవా కార్యక్రమములకు నేను తోడుగా ఉంటా అని, ధైర్యముగా చేయమని హామీ ఇచ్చినారు.

**శ్రీ బి.రామాంజనేయులు** ఐ.ఎ.యస్.,జాయింట్ కలెక్టర్, వెస్ట్ గోదావరి గారితో పరిచయం. రాష్ట్ర మంత్రి **శ్రీ యం.మారెప్ప** గారి ద్వారా పరిచమయ్యారు. ఆయన కమర్షియల్ టాక్స్ డిప్యూటి కమీషనర్‌గా వైజాగ్ రావటం, నేను కలిసినప్పుడు కాఫీ తెప్పించారు. తమ సిబ్బందిని పరిచయం చేసినారు మరియు శ్రీమతి ఏ. వాణి ప్రసాద్ ఐ.ఎ.యస్., శ్రీ తిప్పన్న ఐ.ఎ.యస్., శ్రీ కె. నారాయణ ఐ.ఎ.యస్. గార్ల ఫోన్ నెం. ఇచ్చి మాట్లాడించారు.ఒక ఫంక్షన్‌కు ఆయన కారులో (నేను మొదటిసారి ఐ.ఏ.యస్. అధికారి ప్రక్కన కారులో ప్రయాణించినాను) నన్ను తీసుకెళ్ళి తీసుకొచ్చినారు. నేను తరచుగా కలవడము, మెంబర్స్ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరించమని సలహా ఇచ్చారు. నేను చేయుచున్న కార్యక్రమాలు ముందుకు తీసుకురావటానికి ఆయన ధైర్యం యిచ్చినారు.

**శ్రీ రావెల కిషోర్ బాబు** ఐ.ఆర్.టి.యస్. గారు బహుజనుల కోసం చేయుచున్న కార్యక్రమములు మీడియాలో చూచి ఆయనను రైల్‌నిలయంలో కలిసినపుడు కూర్చోబెట్టి మాట్లాడి, శ్రీ ఎ. భరత్‌భూషణ్ ఐ.ఆర్.టి.యస్. గారికి ఇలాంటి కార్యక్రమాలు అంటే చాలా ఇష్టం అని చెప్పి ఆయన దగ్గరకు కూడా పంపించినారు. ఆ తర్వాత కిషోర్ బాబుగారి ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షీరామ్ గారి వైజాగ్ మీటింగ్ లకు శ్రీఅత్తోట రామారావు గారితో కలిసి నేను కూడా పాల్గొన్నాను.

**శ్రీ అప్పి కట్ల భరత్ భూషణ్** ఐ.ఆర్.టి.యస్. గారిని రైల్‌నిలయంలో కలిసినప్పుడు (అప్పటికే శ్రీ భరత్‌భూషణ్ గారు, ఆయన తండ్రి శ్రీ అప్పికట్ల జోసఫ్ గార్లు చేయు సేవాకార్యక్రమముల గురించి విజయవాడ రైల్వేగార్డులు శ్రీ సుద్దపల్లి వసంత కుమార్, శ్రీ యం. బాబురావు, శ్రీ బి.పి మోజెస్‌గార్లు చెప్పినారు.) నీ కార్యక్రమములు చేయము నా వంతు సహాయం నేను చేస్తాను అని చెప్పి ఆయన కారులో బస్సు స్టాపు వరకు దించినారు.

**శ్రీ కొడాలి సైమన్** ఐ.ఆర్.యస్.ఇ గారు (నా భార్యకు బాబాయి) సెలవలకు ఊరు వచ్చినపుడు మేము

(నేను, సైమన్ గారు, రైల్వే డ్రైవర్ మోషే) కలిసినపుడు కార్యక్రమముల గురించి మాట్లాడుకునేవారం. నాకు ఆయన సపోర్టుగా ఉంటానని చెప్పినారు.

**శ్రీ ఆదిమూలపు సురేష్** ఐ.ఆర్.ఎ.యస్.గారు గుంటూరులో ఒక ప్రైవేట్ కార్యక్రమంకు వచ్చినపుడు శ్రీ రావెల కిషోర్ గారు, నేను, సురేష్ గారు హోటల్‌కు డిన్నర్‌కి వెళ్ళినపుడు నేను చేస్తున్న సేవా కార్యక్రమం తెలుసుకొని ఆయన నాకు సపోర్టుగా ఉంటానని చెప్పినారు.

**శ్రీ పి ఆనంద్‌కుమార్‌గారు** ఐ.ఆర్.యస్: ఆయన స్టీల్ ప్లాంటులో ఆఫీసర్‌గా పనిచేస్తు సివిల్ సర్వీసుకు సెలెక్ట అయినప్పుడు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సన్మాన సభ ఏర్పటు చేసి నన్ను కూడా పిలిచారు. ఆయన సందేశం విని నేను చాలా మంది ఉద్యోగులకు ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగులు గూర్చి చెప్పినాను. నేను కూడా పార్ట్‌టైం డిప్లొమో చేరినాను. కానీ యం.ఆర్.పి.యస్ వల్ల పూర్తి చేయలేకపోయాను.

**శ్రీ యన్. గగ్గారిన్** ఐ.ఆర్.టి.యస్: సినియర్ సి.సి.యం హుబ్లీ గారు, శ్రీ.యస్.పల్లె పోగు ఐ.ఆర్.యస్. ద్వారా పరిచయం అయ్యారు. నేను, నిరాశ, అధైర్యంగా ఉన్న సమయంలో ఆయనను కలసినప్పుడు నా కోసం సుమారు రెండు గంటలు కేటాయించి, ఆయన ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్ గూర్చి వివరించి, నా కార్యక్రమాలు ఆపకుండా ముందుకు తీసుకెళ్ళాడానికి ధైర్యం ఇచ్చారు.

**శ్రీ కె. ప్రవీణ్ కుమార్** ఐ.ఎ.యస్. వైస్ చైర్‌మెన్ వుడా,**శ్రీ వి.జె.వినయ్ కుమార్** ఐ.ఆర్.యస్.జాయింట్ డైరక్టర్,ఇన్‌కంటాక్స్ వైజాగ్, **శ్రీ డి.సి.రోశయ్య** ఐ.ఎ.యస్. యమ్.డి. మార్క్‌ఫెడ్, **శ్రీ కె.ఆర్.డబ్లూ జేసుదాసు** ఐ.ఎ.యస్.(రిటైర్డ్) వో.యస్.డి. ప్రోటోకాల్ సి.యమ్.ఆఫీస్,**శ్రీ ఆర్.కరికాల్ వలవన్** ఐ.ఎ.యస్,లేబర్ కమీషనర్, **శ్రీ వల్లెపోగు.యన్.** ఐ.ఆర్.యస్,అసిస్టెంట్ కమీషనర్,సెంట్రల్‌ఎక్సైజ్,వైజాగ్, **శ్రీ యన్.చంద్రమౌళి** ఐ.పి.యస్.డి.సి.పి. వైజాగ్, **డాక్టర్ ఆర్.యన్.ప్రవీణ్ కుమార్** ఐ.పి.యస్., యస్.పి. అనంతపురం, **శ్రీమతి ఐ. రాణికుముదిని** ఐ.ఎ.యస్.సెక్రెటరి రాష్ట్ర ఎన్నికల కమీషన్, **శ్రీ యం.రవికిరణ్** ఐ.పి.యస్., డి.ఐ.జి.(హర్యానా) , **శ్రీ పి.జె. విజయాకర్** ఐ.యఫ్.యస్.డిష్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్,**బి. విజయకుమార్** డి.యఫ్.ఒ. గార్లను కలిసి నా సేవా కార్యక్రమం చెప్పినపుడు వారు నన్ను మెచ్చుకుని సపోర్టుగా ఉంటామని చెప్పినారు.

**శ్రీ యమ్. దయాసాగర్** ఐ.ఆర్.యస్.ఎడిషినల్ కమీషనర్ ఇన్‌కమ్ టాక్స్ గుంటూరు గారిని స్నేహా క్లబ్ కార్యక్రమములో నా మిత్రుడు శ్రీ దాసరి వీరయ్య ద్వారా పరిచయం. అప్పటి నుంచి తమ్ముడు అని పిలుస్తూ ఆయన చేయు కార్యక్రమములకు నన్ను పిలిచేవారు. నా కార్యక్రమాలకు సపోర్టు చేసేవారు. నాపిల్లల చదువుల విషయంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వారితో మాట్లాడి ఫీజ్ తగ్గించినారు.

**శ్రీ యమ్.యమ్.నాయక్** ఐ.ఎ.యస్. (ఇటివల పరిచయం) కమీషనర్ గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ గారితో పరిచయం విజిటింగ్ కార్డు పంపిన వెంటనే నన్ను లోపలికి పిలిచి కూర్చోబెట్టి కేక్, కాఫీ తెప్పించి నా సేవా కార్యక్రమం గురించి తెలుసుకుని మెచ్చుకుని ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే ఫోన్ చేయమని మొబైల్ నెం. ఇచ్చినారు.

**శ్రీ ఐ.సూర్యచంద్రరావు** గారు, పి.ఆర్.ఓ., ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంట్, హైదరాబాద్ ఆయన నాకు కావలసిన ఫోన్ నెంబర్స్, జి.ఓ., మరి ఇతర సమాచారం యిచ్చి నా కార్యక్రమాలకు బలం చేకూర్చారు.

శ్రీ వేజెండ్ల ఎలీషాగారు, కరస్పాండెంట్, సెయింట్ పీటర్ జూనియర్ కాలేజి తెనాలి.సి.బి.ఐ. డి.యస్.పి. శ్రీ

కొమ్ము ప్రభాకర్ గారు,శ్రీ సి.హెచ్.శ్యాంప్రసాద్‌గారు, యస్.పి, ఇంటిలిజెన్స్, నెల్లూరు ,గాజువాక యం.ఆర్.ఓ. శ్రీ ఐ.డి. గాంధీ, ఆర్.ఐ. శ్రీ పి.రమేష్‌బాబు,ఆంధ్ర యూనివర్శిటి ప్రొఫెసర్స్, శ్రీ పి. జార్జి విక్టర్, శ్రీ పి.వెంకటకృష్ణ,శ్రీ యం.వి.రాజ్‌కుమార్,శ్రీ.జి.ప్రభాకరరావు గారు. సీనియర్ జర్నలిస్ట్, పి.ఆర్.ఒ.డి.జి.పి. ఆఫీస్ హైదరాబాద్,డా॥ పి.సుధాకర రావు గారు సి.ఇ.ఒ, జిల్లా పరిషత్, గుంటూరు. శ్రీ కూచిపూడి కిషోర్ కుమార్ గారు ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్, విశాఖపట్నం, స్టీల్‌ప్లాంట్ ఇంజనీర్స్ శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు, శ్రీ కె.నాగేశ్వరరావు,శ్రీటి.కె. యస్.ఆర్.ఠాగూర్, శ్రీ బి. జై కుమార్, శ్రీ కె.పాములు( బి.హెచ్.పి.వి. ),ఆర్.టి.సి ఉన్నాతాధికారులు శ్రీ యం.వై దానం, శ్రీ పి.పి. సుధాకర్ గార్లు, డా॥ టి. కమలాకర్, డా॥ టి.జయరాజ్, డా॥ పి.జయకర్ బాబు, డా॥ యం. ఆనంద రాజు, డా॥ జి.జోసఫ్ రాజు డా॥ జె. పరశురామయ్యగారు (డి.యం.హెచ్.ఒ.గుంటూరు), శ్రీ పి.జమలయ్యగారు, సీనియర్ అడిట్ ఆఫీసర్ (నేవి), విశాఖపట్టణం. విశాఖ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ శ్రీ డి. చైతన్యగారు, ఎక్సైజ్ అధికారులు జి.జోసఫ్, టి.శ్రీనివాస రావు గార్లు, పోలీసు అధికారులు శ్రీ ప్రేమ్ బాబు, శ్రీ రారాజ ప్రసాద్, శ్రీసురేష్ బాబు, శ్రీ కిషోర్, శ్రీ విక్టర్ బాబు గార్లు యూనియన్ నాయకులు శ్రీ వి.జె.అజయ్‌కుమార్,శ్రీ వై. మస్తానప్ప, శ్రీ మల్లిపూడి నాగేశ్వరరావు గార్లు మొ॥ ఉద్యోగులతో పాటు మరియు రాజకీయనాయకులు శ్రీ కడియం శ్రీ హరి,శ్రీ యం. నరసింహులు, శ్రీ బంగారు లక్ష్మన్, డా॥మందా జగన్నాదం, శ్రీ పి. డేవిడ్ రాజు,శ్రీ యన్.స్వామి దాసు, శ్రీ చెంగల వెంకటరావు, శ్రీమతి పుష్ప లీల, శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్, శ్రీ డి. రాజేశ్వరరావు గార్లు ఆ తర్వాత పరిచయం అయిన యస్.సి., యస్.టి.రాజకీయనాయకులు, అధికారులు, ఉద్యోగులు మరియు ఇతర ప్రముఖుల సలహాలు, ప్రోత్సాహం నన్ను పూర్తిస్థాయి సేవా కార్యక్రమంలో ఉండేట్లు చేసాయి.

## Address


**Allamudi Prabhakara Rao, Founder & Chairman :ACT**

Regd. Office : D.No.7-4-56/3, Ganganammapeta, Tenali, Guntur Dist.- 522 201, A.P.
Branch Office : D.No. 27-8-27, Srinagar, Gajuwaka, Visakhapatnam- 530 026,
D.No. 50-61-3, Sneha Club Complex,Rajendra Nagar, Seethammapeta,
Visakhapatnam- 530 016.

Contact : 9346304515, 9491336007,Fax : 08644-228339.
E-mail : act1891@gmail.com, actvision@ymail.com.
website : **www.actvision.in**
**www.ambedkarcharitabletrust.org**
**www.facebook.com/ ACT1891**